నమస్తే తెలంగాణ
హైదరాబాద్, గురువారం, 3 ఏప్రిల్ 2025
THURSDAY, APRIL 3, 2025



ఆత్మకూరు(ఎం) : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా పంచాయతీ సిబ్బంది

వేతనాలు చెల్లించాలని పంచాయతీ కార్మికుల ధర్నా

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 2 : గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతినెలా 1వ తేదీన వేతనాలు చెల్లించాలని కోరుతూ బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు సోముల స్వామి మాట్లాడుతూ బకాయి వేతనాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఆర్హులైన కారోబార్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. యూనియన్ మండలాధ్యక్షుడు కూరెళ్ల కిష్టయ్య, జ్ఞానేశ్వర్, యాదయ్య, శ్రీను, ముత్తయ్య, పద్మ, లక్ష్మయ్య, యాదమ్మ పాల్గొన్నారు.

ముగిసిన పదో తరగతి పరీక్షలు

మోత్కూరు : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం నుంచి ఇంటికి వెళ్తున్న విద్యార్థినులు

మోత్కూరు, ఏప్రిల్ 2 : పదో తరగతి వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు సెగ్రేడ్ హార్ట్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల, దాచారంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 468 మంది విద్యార్థులు 100శాతం హాజరయ్యారు. బుధవారం చివరి రోజు సాంఘీక శాస్త్రంతో పరీక్షలు ముగియగా విద్యార్థులు ఓ వైపు సంతోషంతో, మరోవైపు స్నేహితులను విడిపోతున్నామన్న బాధతో కనిపించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని అబ్జర్వర్ టి. గోపాల్‌రెడ్డి పరిశీలించారు.

ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ గడువు పొడగింపు : కలెక్టర్

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 2 : లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్)ను 25 శాతం రాయితీతో ఈ నెల చివరి వరకు గడువును పొడగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్టు బుధవారం కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కలెక్టరేట్‌లో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

చౌటుప్పల్ పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

పాపన్నగౌడ్ పోరాటం భావితరాలకు స్ఫూర్తి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

వలిగొండలో నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 2 : సర్వాయి పాపన్నగౌడ్ పోరాటం భావితరాలకు స్ఫూర్తి అని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొదటి యోధుడు పాపన్నగౌడ్ అని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, ఎస్సీ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వసంత కుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్‌సుందర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో గౌడసంఘం అధ్యక్షుడు మాసపేట రాజుగౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయిపాపన్న వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. నాయకులు మిట్టపల్లి భాస్కర్, మిట్టపల్లి సతీశ్, బీమగాని సారయ్య, గడ్డం సందీప్ తదితరులున్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకులు పాపన్న గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

ఆత్మకూరు(ఎం) : మండల గీతపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పంజాల నర్సయ్యగౌడ్ ఆధ్వర్యంలో పాపాన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్‌గౌడ్, మండలాధ్యక్షుడు సత్యనారాయణ, రాజు, స్వామి, ఐలయ్య, వెంకన్న, శేఖర్, విష్ణు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద గౌడ సంఘం నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న ఫ్లెక్సీకి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కొండూరి అంజయ్య, బత్తిని దేవేందర్‌గౌడ్, పబ్బు స్వామి, పబ్బు ఉపేందర్ బోస్, బందారపు లింగస్వామి, మారగోని నరసింహ గౌడ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణకేంద్రంలో గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పించారు. నాయకులు పబ్బు రాజు గౌడ్, చింతకింది అంజయ్య గౌడ్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, మొగుదాల రమేశ్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, ఉష్కాగుల నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

రామన్నపేట/అడ్డగూడూరు : రామన్నపేట మండల కేంద్రంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు ఎర్ర రవీందర్, నాయకులు కూనూరు మల్లేశం, మునుకుంట్ల లెనిన్, మల్లేశం, వెంకటయ్య, భూపతి నర్సింహ, శేఖర్, శంకరయ్య, నర్సింహ పాల్గొన్నారు. అడ్డగూడూరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పాపన్నగౌడ్ ఫ్లెక్సీకి నివాళులర్పించారు. కార్యక్రమంలో కల్లుగీత సంఘం మండలాధ్యక్షుడు అంబటి భాస్కర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గూడ సాయిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల ఈశ్వర్ గౌడ్, ఉపాధ్యక్షుడు కమ్మంపాటి రాజాలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసిన శంకరయ్య

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డితో వస్పరి శంకరయ్య

ఆలేరు టౌన్, మార్చి 2 : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ వరంగల్ బహిరంగ సభ తర్వాత నియోజకవర్గ స్థాయిలో సభలు, సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పనిచేసి బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం లభిస్తుందని, మళ్లీ రాష్ట్రంలో రాబోయేది కేసీఆర్ పాలనే అని జగదీశ్‌రెడ్డి చెప్పినట్లు తెలిపారు.

తుర్కపల్లి : గొల్లగూడెంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఓంకార ఆశ్రమ నిర్వాహకులు రవీంద్రనాథ్‌గౌడ్

ఆశ్రమాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

తుర్కపల్లి, ఏప్రిల్ 2 : ఆశ్రమాలు మానసిక ప్రశాంతతకు నిలయమని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఇటీవల ఏర్పాటు చేసిన ఓంకార ఆశ్రమాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకుడు బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్ ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్న పురెడ్డి నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ నల్ల శ్రీకాంత్, రాజయ్య, కరుణాకర్‌రెడ్డి, బద్దునాయక్, పాండు తదితరులున్నారు.

ముత్యంగౌడ్‌కు నివాళి

ఆత్మకూరు(ఎం) : మండలంలోని ఉప్పలపహడ్ గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల లత భర్త, బీఆర్ఎస్ నాయకుడు ముత్యంగౌడ్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ముత్యం గౌడ్ మృతదేహాన్ని సందర్శించి, పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ మండల కమిటీ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, కేహెచ్ఆర్ ఫౌండేషన్ సహకారంతో సమీకరించిన రూ.1.50లక్షలను ముత్యంగౌడ్ కుటుంబ సభ్యులకు ఆమె అందించారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, మాజీ మండలాధ్యక్షుడు బాషబోయిన ఉప్పలయ్య, వెంకటేశ్‌గౌడ్, ఇంద్రారెడ్డి, రమేశ్, కవిత, అరుణ, అంజిరెడ్డి, మాధవి, దయాకర్‌రెడ్డి, మల్లేశ్, నర్సింహారెడ్డి, పురుషోత్తం రెడ్డి తదితరులున్నారు.

భూదాన్‌పోచంపల్లిలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

చౌటుప్పల్ : ఎన్‌హెచ్65పై నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

హెచ్‌సీయూ భూముల విక్రయ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి : సీపీఎం

వలిగొండలో హెచ్‌సీయూ భూముల అక్రమణను విరమించుకోవాలని రాస్తారోకో చేస్తున్న సీపీఐ నాయకులు

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 2 : హెచ్‌సీయూ భూములను ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండిస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఆపాలని, ఓయూలో అప్రాజాస్వామిక సర్క్యూలర్‌ను ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వం హెచ్‌సీయూ భూ అక్రమనను విరమించుకోవాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో.

వలిగొండ : హెచ్‌సీయూ భూముల విక్రయాన్ని విరమించుకోవాలని మండల సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, పైళ్ల గణపతిరెడ్డి, కందాడి సత్తిరెడ్డి, కల్కూరి రాంచందర్, దుబ్బ లింగం, గర్దాసు నరసింహ, రాధారపు మల్లేశం, సత్తయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : హెచ్‌సీయూ భూములు అమ్మకాన్ని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి, దుబ్బాక జగన్, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యుడు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో 65వ జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ భూముల రక్షణ కోసం సీపీఎం, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందుస్తుగా అరెస్ట్ చేయడం సరికాదని సీపీఎం నాయకులన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ పాషా, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, నాయకులు పాల్గొన్నారు.

'మహనీయుల జయంతిని ప్రశాంతంగా జరుపుకోవాలి'

జయంత్యుత్సవాల బైక్ స్టిక్కర్‌ను ఆవిష్కరిస్తున్న డీసీపీ అంక్షాశ్‌యాదవ్

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 2 : ఈనెల 5 నుంచి 14వ తేదీ వరకు జరిగే మహనీయులు బాబూ జగ్జీవన్‌రామ్, మహాత్మా జ్యోతిరావుపూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీసీపీ అక్షాంశ్‌యాదవ్ అన్నారు. మహనీయుల జయంత్యుత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన బైక్ స్టిక్కర్లను బుధవారం డీసీపీ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు బర్రె జహంగీర్, బట్టు రాంచంద్రయ్య, దొనకొండ రాములు, ఎండీ ఇలియాస్, బండారు రవివర్ధన్, ఈరపాక నర్సింహ, పడిగెల ప్రదీప్, సురుపంగ శివలింగం, కర్తాల శ్రీనివాస్, దర్గాయి హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి : ఉద్యోగుల జేఏసీ

యాదగిరిగుట్టలో ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న ఉపాధిహామీ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ నారాయణ

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 2 : ఉపాధి హామీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని జాతీయ ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎర్ర నారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నవీన్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ నెల 5వ తేదీ వరకు పెన్‌డౌన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ ఇచ్చిన హామీ ప్రకారం ఉపాధి ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేయాలని కోరారు. గత 3 నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను విడుదల చేయాలని, 2013 నుంచి పెండింగ్‌లో ఉన్న టీఏ, సీఓ, ఏపీఓ గ్రేడ్‌ల పెంపును అమలు చేయాలన్నారు.

ఆలేరును కరువు మండలంగా ప్రకటించాలి : వెంకటేశ్

సమావేశంలో మాట్లాడుతున్న చెక్క వెంకటేశ్

ఆలేరు టౌన్, మార్చి 2 : మండల వ్యాప్తంగా పంటలు ఎండిపోయి, సాగు, తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న ఆలేరును కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాల్లో పంటలు ఎండిపోయి రైతులు రోధిస్తుంటే కనీసం ఓదార్చడానికి కూడా స్థానిక ఎమ్మెల్యేకు సమయంకు దొరకడం లేదా అని ప్రశ్నించారు. పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.25వేలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పొన్నబోయిన రవి, పోతు ప్రవీణ్, దానయ్య, ఉపేందర్, భిక్షపతి, బొడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసానికి 14 వరకు గడువు

- అదనపు కలెక్టర్

భువనగిరిలో మాట్లాడుతున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 2 : రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు తేదీని ఏప్రిల్ 14 వరకు పొడగించారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో ఆయన సమావేశం నిర్వహించి రాజీవ్ యువ వికాస్ పథకం అమలుపై పలు సూచనలు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ, ఈబీసీ యువత ఈ పథకానికి మండల ప్రజాపాలన కేంద్రాలు, మున్సిపల్ ప్రజాపాలన కేంద్రాల్లో మ్యానువల్‌గా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 14,000 దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరించినట్లు తెలిపారు. ఈ పథకం కోసం హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అన్ని దరఖాస్తుల ప్రింట్ కాపీలు తీసి ఉంచాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్‌సుందర్, హౌసింగ్ పీడీ విజయ సింగ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీరాములు పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : పట్టణంలోని మీసేవ కేంద్రాల ఆపరేటర్లతో రాజీవ్ యువ వికాసం పథకం ఆన్‌లైన్ చేసే విధానంపై భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

రాజాపేట : మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో బుధవారం రాజీవ్ యువ వికాస్ పథకంపై అఖిలపక్ష, కుల సంఘాల నాయకులకు తాసీల్దార్ అనిత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తుదారులకు రేషన్ కార్డు ఉంటే ఆదాయ సర్టిఫికెట్ అవసరం లేదన్నారు. వచ్చే నెల 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీటీ వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకంపై ఏర్పాటు చేసిన అఖిల పక్ష కమిటీ సమావేశంలో తాసీల్దార్ దేశ్యా హాజరై మాట్లాడారు. పథకానికి యువత ఈనెల 14లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మోత్కూరు : మండల మీ సేవ ఆపరేటర్లతో తాసీల్దార్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసంపై డీటీ ఉపేందర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్ఐలు సుమన్, శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఇందిర కుమార్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగంగా పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 2 : ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సంబంధిత శాఖ అధికారులతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఫేజ్-1 మార్కింగ్‌ను వేగంగా పూర్తి చేసి త్వరితగతిన బెస్‌మెంట్ పనులు చేపట్టాలన్నారు. ఆయా గ్రామాలు, వార్డుల్లో లబ్ధిదారులను గుర్తించి కలెక్టర్ లాగిన్‌కు పంపించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ భోభారాణి, హౌసింగ్ పీడీ విజయసింగ్, హౌసింగ్ డీఈ నాగేశ్వర్‌రావు, శ్రీరాములు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

రామన్నపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, ఏప్రిల్ 2 : మండల కేంద్రంలోని రేషన్‌షాప్-1లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎస్ఓ కె.వనజాత, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, తాసీల్దార్ బహదూర్, ఎంపీడీఓ యాకూబ్‌నాయక్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని తిరుమలాపురం గ్రామంలో సన్నబియ్యం పథకాన్ని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్యామహేందర్‌రెడ్డి ప్రారంభించారు.

జిల్లా వ్యాప్తంగా యువ చైతన్య సైకిల్ యాత్ర

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 2 : జిల్లా వ్యాప్తంగా ఈ నెల 14 నుంచి 20 వరకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి వద్దు మన కుటుంబం ముద్దు అనే నినాదంతో 250 కిలోమీటర్లు 55 గ్రామాలను కలుపుకొని యువ చైతన్య సైకిల్‌యాత్రను నిర్వహిస్తున్నట్లు డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లె మధుకృష్ణ, గడ్డం వెంకటేశ్ అన్నారు. డీసీపీ అక్షాంశ్‌యాదవ్ చేతుల మీదుగా బుధవారం సైకిల్‌యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు కవిడే సురేశ్, ఎండీ సలీం, నాయకులు నరేశ్, చాణక్య పాల్గొన్నారు.

సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనం

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 2 : విద్యా వ్యవస్థపై అనుసరిస్తున్న మొండి వైఖరితో పాటు హెచ్‌సీయూ భూమి విక్రయానికి సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్న తీరును ఖండిస్తూ బుధవారం మండల కేంద్రంలోని ప్రధానరోడ్డుపై బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టి సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ హెచ్‌సీయూ భూమి రక్షణ కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే తొలగించాలని, లేకుంటే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు చుంచు నాగరాజు, ప్రధానకార్యదర్శి గజ్జెల్లి మహేశ్, సతీశ్, మహేశ్, విశాల్, మహేందర్‌రెడ్డి, విజయ్, మణికుమార్, హైమద్, నవీన్, నరేశ్, వీరారెడ్డి, సోషల్‌మీడియా మండల కన్వీనర్ విజయ్ పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూముల జోలికొస్తే ఖబడ్దార్ : అనిల్ కుమార్

మర్రి అనిల్‌కుమార్

మోత్కూరు, ఏప్రిల్ 2 : హెచ్‌సీయూ భూముల జోలికి వస్తే ఖబడ్దార్ అని ఓయూ జేఏసీ ఉద్యమ నాయకుడు మర్రి అనిల్ కుమార్ హెచ్చరించారు. ఆయన మోత్కూరులో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ హెచ్‌సీయూకి సంబంధించిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం అమ్మకానికి పెడితే సహించేది లేదన్నారు.1975లో సిక్స్ ఫార్ములా కింద అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ రూ.2వేల ఎకరాలను కేటాయించి హెచ్‌సీయూను ఏర్పాటు చేసిందన్నారు. అప్పటి నుంచి కబ్జాలకు గురి కాగా మిగిలిన 400 ఎకరాల భూమిని సీఎం రేవంత్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని విమర్శించారు. స్థలాన్ని కాపాడడం కోసం పోరాటం చేస్తున్న హెచ్‌సీయూ విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జి హేయమైన చర్య అన్నారు.

మహిళ ఆత్మహత్య

అడ్డగూడూరు, ఏప్రిల్ 2 : మండలంలోని చౌళ్లరామారం గ్రామంలో అనారోగ్య సమస్యతో బుధవారం మహిళ ఆత్మహత్య చేసుకున్నది. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాలు.. మోత్కూరు మండల కేంద్రానికి చెందిన అరె సత్తమ్మ (55), భర్త యాకయ్య మరణించిన ప్పటి నుంచి చౌళ్లరామారంలో నివసిస్తున్న కుమార్తె రేవతి వద్దే ఉంటున్నది. సత్తమ్మ మానసిక స్థితి బాగోలేక, అనారోగ్యంతో బాధ పడుతున్నది. ఇటీవల ఉగాది పండుగకు మోత్కూరుకు వెళ్లి ఈనెల 1వ తేదీన తిరిగి కుమార్తె ఇంటికి వచ్చింది. ఈ నేపథ్యంలో బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. రేవతి పెద్ద కుమారుడు శాంత్ ఇంట్లోకి రావడంతో ఉరి వేసుకున్న సత్తమ్మను చూసి అరవడంతో చుట్టు పక్కల వాళ్లు గమనించి సత్తమ్మను కిందికి దించగా అప్పటికే మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగరాజు పేర్కొన్నారు.

డిగ్రీ ప్రాక్టికల్స్ బహిష్కరణ

రాజాపేట : కళాశాల ఎదుట నిరసన తెలుపుతున్న అధ్యాపకులు

రాజాపేట, ఏప్రిల్ 2 : తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ పిలుపు మేరకు నేటి నుంచి జరిగే డిగ్రీ సెమిస్టర్, ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు సరస్వతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్ అన్నారు. ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కళాశాల ఎదుట అధ్యాపకులు, విద్యార్థులు నిరసన తెలిప